# గిరిజనుల మొక్కజొన్న పంటలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గిరిజన మహిళపై ఎస్ ఐ దాడిని ఖండించండి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు

**గాయత్రి వార్తలు,**
కుక్కునూరు డిసెంబర్ 24 : గిరిజనులు సాగు చేసిన మొక్కజొన్న పంటను దగ్గరుండి దున్నేసి అడ్డువచ్చిన గిరిజన మహిళ పై దాడి చేసిన ఎస్సై డి దుర్గ మహేశ్వరరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు దాడిని ఖండిస్తూ బుధవారం నాడు కుక్కునూరు ప్రధాన రహదారి వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా లోని బుట్టాయిగూడెం మండలం ఇనుమూరు గ్రామానికి చెందిన 57 కుటుంబాల వారు ఎల్ టీ ఆర్. 1/70 చట్టానికి చెందిన భూమి గత 30 సంవత్సరాలు నుంచి గిరిజనులు సాగు చేస్తున్నారని అన్నారు. గ్రామ రెవెన్యు పరిధిలో గల సర్వే నెంబర్ 2215 2.3.34 2, 2235 2.8.74 , 2105 2.6.67 2, 2175 2.7.52 ??, 213లో ఎ.9.50 సెంట్లు, 214లో ఎ.7.00 సెంట్లు ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వారు నిర్వహించిన సర్వే ప్రకారం సదరు భూములు ప్రభుత్వ భూములుగా నమోదు అయ్యాయని గుర్తు చేశారు. ఆ భూములపై ఎస్ డి సి.పి ఓ, హైకోర్టులో కేసులు ఉన్నాయని ప్రస్తుతం ఆ భూమిలో మొక్కజొన్న, బొబ్బర పంట సాగు చేస్తున్నారు. మంగళవారం నాడు సాయంత్రం మూడు గంటల సమయంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో ప్రొడక్ట్స్ ఆర్డర్ ఉందన్న పేరుతో గిరిజనులు వేసిన మొక్కజొన్న, బొబ్బర పంటలను ఎస్ఐ దగ్గరుండి దున్నిస్తుండగా విషయం తెలుసుకున్న స్థానిక గిరిజనులు అడ్డుకున్నారని అన్నారు. ఎస్ ఐ దుర్గ మహేశ్వరరావు మహిళలు చూడకుండా విచక్షరహితంగా లాగేయడంతో పాటు ఎక్కడ పడితే అక్కడ చేతులు వేయటం పిడుగులు గుద్దటం చేస్తూ మహిళపై దాడి హేయమైన చర్యని అన్నారు. దాడి చేసిన ఎస్ ఐ పై ఎస్ ఎస్ టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, గిరిజనేతరులకు వత్తాసుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారుపై చర్యలు తీసుకోపోతే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సభ్యులు నెర్రబోయిన సాయిరాం, తిరోజుల సురేష్, కడారి తిరపతయ్య, ముత్తేష్, లాడే వెంకట్రావు,నాగరాజు,జోగరావు తదితరులు పాల్గొన్నారు.




# క్రైస్తవ సహోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష

**గాయత్రి వార్తలు,**
ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ ద్వారా క్రైస్తవ సహోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిరాజ్ భాష మాట్లాడుతూ క్రైస్తవ సమాజానికి వారి హక్కులకు ఎలాంటి భంగం కలవకుండా వారి సంక్షేమానికి పాటుపడుతూ వారి సమస్యలను తీర్చడానికి వైఎస్సార్సీపీ పార్టీ తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ అంబ్రోస్ , సెక్రెటరీ రవి డానియల్, పాస్టర్ జీవమని గారు, పాస్టర్ రఫాయల్, పాస్టర్ నహుం, పాస్టర్ మణి బాబు గారు, పాస్టర్ ఎలీషా, కన్నలి రమేష్, మోషే, సహోదరుడు లాలూ భాయ్ కొండయ్య, శ్యామ్ పాల్, ఇమ్మానుయేల్, జాన్ పాల్ గారు, మరియు రాజేంద్రప్రసాద్,సంతోష్ పాల్గొన్నారు



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య క్యాంపు విజయవంతం..

**వేలేరుపాడు:గాయత్రి వార్తలు,**
వెలేరుపాడు మండలంలోని రామవరం గ్రామంలో బుధవారం నాడు వెలేరుపాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు మరియు కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేలేరుపాడు ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో పూర్తిస్థాయిలో వైద్యం అందక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు. అదేవిధంగా వారికి ఆరోగ్యం పట్ల కొంత అవగాహన తక్కువ ఉండటం వలన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అనారోగ్య పాలు అవుతూ ఉంటారు.వారి కొరకు ఉచిత మెగా క్యాంపు శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఏజెన్సీలో వైద్య మెగా క్యాంపు పెట్టాలని కోరగా జంగారెడ్డిగూడెం వాసవి క్లబ్ సహాయంతో ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ వారిని కోరగా వెంటనే స్పందించి వారు ఇక్కడి రావడం జరిగింది. అనంతరం హాస్పిటల్స్ సిబ్బంది మెగా క్యాంపుకు వచ్చిన రోగులకు అన్ని పరీక్షలు చేసి వారికి ఏమేమి మందులు కావాలో అన్ని అందించడం జరిగినది. అదేవిధంగా మండలంలోని వర్తక సంఘదారులు ఎస్సై నవీన్ కుమార్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. మరియు మండలంలోని వివిధ పార్టీల చెందిన రాజకీయ నాయకులు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం గురించి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా క్యాంపును నిర్వహించిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. గతంలో 2010 సంవత్సరంలో పోలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య క్యాంపు నిర్వహించారు. మరల ఇప్పుడు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాంప్రసాద్ మురళి ప్రసాదు దుర్గాప్రసాద్ సురేషు మహిళా కానిస్టేబులు భవాని, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి పోటీలలో నకరికల్లు విద్యార్థిని ప్రతిభ.

**గాయత్రి వార్తలు,**
నకరికల్లు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నరసరావుపేట లో నిర్వహించిన జిల్లా స్థాయి న్యాయం ద్వారా సమర్థవంతమైన వేగవంతమైన కేసుల పరిష్కారం అనే అంశంపై పోటీలు నిర్వహించారు.వంగ వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థుల బిందు ప్రథమ స్థానం పొందింది. జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రసాద్ చేతుల మీదుగా నగదు బహుమతిని అందుకున్నారు, సర్టిఫికెట్ మెమొంట్లని అందించారు. ఉపాధ్యాయులు చిన్నారులు బాలికను అభినందించారు.



# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గాయత్రి వార్తలు,**




మండలంలోని ముస్సాపురం, పొడపాడు, గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో బుధవారం నిర్వహించారు.వ్యవసాయ అధికారి క్రిష్ణయ్య రబీ మొక్కజొన్న, మినుము పంట పొలాలను పరిశీలన చేశారు. ఖరీఫ్ ప్రత్తి మినుము, పెసర, నువ్వులు పంటలలో రకాల సాగు గురించి వివరించారు.మొక్కజొన్న లో కలుపు యాజమాన్యం చేపట్టాలని తెలిపినారు. మొక్కజొన్న లో మొవ్వ పురుగు నివారణకు క్యాబోఫురాన్ 3జి గుళికలు ఎకరాకు 4 కేజీ లు వరకు మొవ్వ లో వేయాలి.కత్తెర పురుగు నివారణకు ఎకరాకు ఇమామేక్టిన్ బెంజోఏట్ 100 గ్రాములు లేదా కోరాజన్ 60 మి లీ లు చొప్పున పై పాటుగా పిచికారి చేయాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దేవరాయి వెంకటేష్ ఆయాగ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# వాడవాడలా సిపిఐ వందేళ్ళ వేడుకలు



ఈనెల 26తో భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని పూచీరాలకాలనీ శాఖలో బుధవారం శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కృష్ణ చైతన్య, సీనియర్ నాయకులు ఎండి మునీర్ జెండా ఆవిష్కరణలు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడుతూ 100 ఏళ్ల సుదీర్ఘ పోరాటాలలో అనేక ఒడిదుడుకులు తట్టుకొని పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. వెనుదురుగాని ఉద్యమాలతో ఆనాటి స్వాతంత్ర సాధనకు మొదలుకొని పేద బడుగు బలహీన వర్గాల కొరకు నేటికీ పోరాటాలు కొనసాగిస్తూనే సిపిఐ ఉందన్నారు. బూర్జువ పార్టీల అవినీతి రాజకీయంలో పేద ప్రజలు నష్టపోకుండా ఎర్రజెండా అండగా నిలిచిందన్నారు. అనేక ఉద్యమాలతో ప్రజా శ్రేయస్సు కొరకు ఆనాడు సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. రైతాంగం కార్మిక వర్గాల వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని లేకుంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. మండలంలోని అన్ని శాఖల్లో శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్ర మధు, స్థానిక నాయకులు కరటం వెంకటేశ్వర్లు, బంధం అర్జున్, పిట్టా జయ, మచ్చ చందర్రావు, పిట్టా ముత్యాలు, కాకా ముత్యాలరావు, మచ్చ రామలక్ష్మి, మచ్చ బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తనపల్లి అమరావతి రోడ్ లో ఉన్న పల్లోటి చర్చ్ విద్యుత్





**గాయత్రి వార్తలు,**
ఫాదర్ కిషోర్ ఆదోనియంలో జరుగుచున్న క్రిస్మస్ వేడుకలు కనులు పండుగగా క్రైస్తవులు జరుపుకుంటున్నారు. అమరావతి సంఘ పెద్దలు విశ్వాసులు ఉపదేశీయులు కాశిపాడు నుంచి సంగతులు ఉపదేశులు అమరావతి వచ్చి క్రిస్మస్ పండుగలు పాల్గొన్నారు ఎండ ఏ సంఘం నుంచి ఉపదేశులు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు లింగాపురం సంఘస్తులు సంఘ పెద్దలు విశ్వాసులు ఉపదేషులు పాల్గొన్నారు విజయవాడ నుంచి ఫాదర్ బాలాజీ. వాక్యం చెప్పడానికి ప్రజలకు చెప్పాలనిప్రజల ఎన్నో బిజీ షెడ్యూల్ ఉన్న అమరావతి పల్నాటి కిషోర్ రాజు ఫాదర్ మాట కాదనలేక వాక్యం అందజేశాడు ఇలాంటి పండుగలు ఎన్నో చేయాలని కిషోర్ రాజు ఫాదర్ కి బాలాజీ ఫాదర్ కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభువు ఆరోగ్యాన్ని తెలివిని శక్తిని జ్ఞానాన్ని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుచున్నాము అందించాలని కాంతులతో విరాజిల్లుతుంది. గురువారం జరగనున్న క్రిస్మస్ పండుగ వేడుకలు సన్నాహాలు ప్రత్యేక ప్రార్థనల విషయమై చర్చిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిసర ప్రాంగణాలంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం తెల్లవారుజాము నుంచి క్రీస్తు జననం గూర్చి ప్రత్యేక ప్రార్థన ఉంటుందని ఫాదర్ కిషోర్ బాబు తెలిపారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**గాయత్రి వార్తలు,**
విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమ మూర్తి క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని క్రైస్తవులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ ప్రేమ, సేవ, త్యాగం, క్షమ, కరుణ వంటి అత్యుత్తమ జీవన మార్గాలను మానవ జాతికి అందించి, ఇతరుల కోసం జీవించడం అనే గొప్ప సందేశాన్ని నేర్పిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదన్నారు. మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయని అవి అందరికీ ఆచరణీయమని ఎంపి పేర్కొన్నారు.ఈ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి చేస్తున్న కృషిని ఎంపీ గుర్తు చేశారు. క్రిస్టియన్ సోదరులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నిటినీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు ఆర్థిక సాయం చేయటం, రాష్ట్రంలో చర్చిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు గ్రూప్స్, డిఎస్సి, నీట్ వంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే క్రైస్తవ యువతకు ఉచితంగా శిక్షణ అందించటం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో క్రిస్మస్ హైటీ కార్యక్రమ నిర్వహణకు జిల్లాకు 30,000 మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాకు రెండు లక్షల చొప్పున విడుదల చేస్తున్నామని ఎంపీ వెల్లడించారు. పాస్టర్లకు గౌరవ వేతనం ప్రారంభించింది కూడా టిడిపి ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో 8,427 మంది పాస్టర్లకు 5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ?ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరి జీవితాలతో పాటు, ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఇట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారి కార్యాలయం,
ఏలూరు.



# మహంకాళి అమ్మవారి దేవస్థానం కి రెండు లక్షల విరాళం



**గాయత్రి వార్తలు,**
ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి దేవస్థానానికి రూ 2 లక్షలు విరాళం అందించారు.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ సమక్షంలో ఈఓ మాధవికి అందజేశారు.దాత ముప్పాళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగమ్మ అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ ఏర్పాటు.



**గాయత్రి వార్తలు,**
నరసరావుపేట పట్టణంలోని శ్రీబిగంగమ్మబిఅంకమ్మబిదేవాలయం కమిటీ సభ్యులుగా నియమితులైన పల్నాడు జిల్లా బీసీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ దమ్మాటిబిమల్లికార్జున ని పల్నాడుజిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సన్మానించారు.పల్నాడుజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మేకలబివెంకటబిసాంబశివరావు పెద్ద అగ్రహారం మాజీ సర్పంచ్ రామిరెడ్డిబిచౌడయ్య ను ఎన్నుకున్నారు.

# ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమాన్ని క్రోసూరు





**గాయత్రి వార్తలు,**
మండలం నాగవరం గ్రామంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారమయ్యేలా అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే.ప్రతి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే.గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించిన ఎమ్మెల్యే.గ్రామానికి మండలాధికారులను పిలిచి అక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తున్నామన్న ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండిఓ మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషి

**- ప్రజాదరణ చూసి ఓర్వలేక వ్యక్తిగత దూషణలు**
**- సుతారి లక్ష్మన్,మంధేన వెంకటేష్**



**గాయత్రి వార్తలు,**
రామగుండం నియోజకవర్గ సమగ్ర అభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నిరంతరంగా క ృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ తెలిపారు.అత్యధిక మెజారిటీతో ప్రజాభిమానంతో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ రోజురోజుకు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారని వారు పేర్కొన్నారు. నగరం సుందరంగా, సౌకర్యవంతంగా మారాలన్న దూరద ృష్టితో పాటు వ్యాపారాభివ ృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా ఆయన క ృషి చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేక కొంతమంది ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య వాదులను నివ్వెరపరుస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యే హోదాను మరిచి ఏకవచనంతో సంబోధించడం, అగౌరవపరిచే విధంగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ విధానాలపై అభ్యంతరాలు ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలపాల్సిన హక్కు ఉన్నప్పటికీ, దురుద్దేశంతో వ్యక్తిగత విమర్శలు చేస్తే చేసిన వారే ప్రజల్లో అభాసుపాలవుతారని హెచ్చరించారు.రామగుండం అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే తన పలుకుబడిని వినియోగించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమలు%--%శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు సాధించి అభివ ృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు.జరుగుతున్న అభివ ృద్ధిని గుర్తించకుండా అసహనంతో విమర్శలు చేయడం తగదని ప్రతిపక్ష నేతలకు సూచించారు.ప్రజాభిమానంతో గెలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఎవరికి నష్టం కలగకుండా అందరి సంక్షేమం కోసం పని చేస్తున్న నాయకుడని, అధికారంలో లేకున్నా గతంలోనూ ప్రజల బాగోగుల కోసం సుదీర్ఘకాలం పనిచేశారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత దూషణలు మానుకొని ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని హితవు పలికారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు ఇవ్వాలి

**గాయత్రి వార్తలు,**
కొత్తగూడెం : తెలంగాణ లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సిఐఎల్ (కోల్ ఇండియా లిమిటెడ్)కలకత్తాలో వినతిపత్రం ఇచ్చిన ఐఎఫ్టియు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పని చేస్తున్న 35,000 మంది కార్మికులకు కూడా హెచ్పిసి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సి డబ్ల్యూ యు) ఆధ్వర్యంలో కలకత్తా సిఐఎల్ ఆఫీస్ నందు వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ వెంకన్న గోదావరి లయ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సింగరేణిలో సిఐఎల్ ఇచ్చిన జీవోలను వేతనాలను సర్కిలర్ ని అమలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం తెలంగాణ సింగరేణిలోని కాంటాక్ట్ కార్మికులకు హెచ్ పి సి వేతనాలను ఎందుకు అమలు చేయడం లేదొ కార్మికులకు చెప్పాలని వారు అన్నారు.2012 అక్టోబర్లో జరిగిన జె బి సి సి ఐ సమావేశంలో తీర్మానం చేసిన ఇప్పటివరకు సింగరేణి లో జే బి సీసీఐ వేతనాలు అమలు కావడం లేదని కనీసం సిఐఎల్ కూడా వాటి గురించి పట్టించుకోవడంలేదని తక్షణమే దీనిపై ద ృష్టి సారించి పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీవితాలను కోల్పోతున్న కార్మిక వర్గం కోసం తెలంగాణలో ప్రత్యేకంగా సింగరేణి విభాగం పై ద ృష్టి సారిస్తారని వారన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ సీనియర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం,జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఈ నరేష్,ఎస్సి సి డబ్ల్యు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరావు యన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




# జనతా ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ



**గాయత్రి వార్తలు,**
పాల్వంచ మండలం బంగారు జాల గ్రామంలో జనతా ఫౌండేషన్ సహకారంతో వ ృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు చేయూత కార్యక్రమం..జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు శ్రీ బేర శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ ముఖ్య అతిథులుగా పాల్గొన్న జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్..బంగారు జాలు గ్రామంలో వ ృదాలు ,వికలాంగులు తీవ్రమైన చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి చలించి వారికి ఆసరాగా నిలిచిన జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మి, జనతా ఫౌండేషన్ ద్వారా తనకున్నంతలో అనేక సేవా కార్యక్రమాలు ప్రభుత్వం పాఠశాల విద్యార్థినిలకు అంతరించి పోతున్న సంస్క ృతి సంప్రదాయా కోలాటం న ృత్యము,ఉచిత శిక్షణ ,విద్య, వైద్యానికి ఇబ్బందులు పడుతున్న కష్టకాలంలో తనకున్నంతలో స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతతో పేదవారిపట్ల మానవత వ్యక్తిత్వంతో సహాయపడాలని లక్ష్యంతో ముందడుగు వేస్తు సమాజ సేవ చేస్తున్నటువంటి జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర శ్రీ లక్ష్మి, ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనసూార్తిగా కోరుకుంటూ ఈ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జనత ఫౌండేషన్ సభ్యులు నజియా , లావణ్య , మల్లేష్, శెట్టిపల్లి సర్పంచ్ కొర్స వీరబాబు , సోడే మధు, బంగారు జాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎ. ఐ.సి. సి సెక్రటరీ విశ్వనాధ్ ను సత్కరించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**గాయత్రి వార్తలు,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎ. ఐ.సి. సి సెక్రటరీ, మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వనాధ్ కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం క్లబ్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్నఅధ్యక్షతన, జిల్లా స్థాయి విస్త ృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వనాధ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశం అనంతరం కొత్వాల తో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాతో బొకే తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎం ఎల్ ఏ లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు (వై వీ ) తదితరులు పాల్గొన్నారు.



# అనంతరం గ్రామానికి చెందిన కొంగర సుబ్బారావు కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థిక సాయం

**గాయత్రి వార్తలు,**



గీసుకొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన కొంగర సుబ్బారావు ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న 1988%--%89 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన ఆయన తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. స్నేహబంధాన్ని చాటుకుంటూ మిత్రులంతా కలిసి మ ృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్ట సమయంలో తమ వెంట నిలిచిన మిత్రుల సహకారానికి కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు. స్నేహం, మానవత్వం విలువలను ప్రతిబింబించే ఈ చర్య గ్రామంలో ప్రశంసలు పొందుతోంది.

# ఓటు వేయలేదని దళితుల ఇళ్ళు కూల్చి వేయడం దుర్మార్గం

**78 ఏళ్ళ లో కూడ దళితులకు స్వేఛ లేదా నిందితులను అరెస్టు చేయండి.**
**జిల్లా ఎస్పీ ని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**గాయత్రి వార్తలు,**
ఓటు వేయలేదనే కక్ష్య తో దళితుల ఇళ్ళు కూల్చివేయడం దుర్మార్గమని అ మానవీయమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జాపూర్ లో ఓటు వేయలేదని దళితుల ఇళు ్ళ కూల్చివేసిన సంఘటన ను చైర్మన్ పరిశీలించి బాధితులను పరామర్శించి బహిరంగ విచారణ నిర్వహించారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముందు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కలెక్టర్ ఆఫీస్ ముందు రా దళిత వర్గం మొత్తం ధర్నా చేపడతామని ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ భక్తి వెంకటయ్య తెలిపారు.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.